# పునరావృతం

త్రొలిచూలు ఈత ఈనింది ఆవు. జున్ను కాచి పట్టుకున్నది చిన్నమ్మ. అది 'డుక్కు ఇష్టం. పాలకోవాలు కోడలికి ఇష్ట . అవి చేసి డబ్బాలో పెట్టుకున్నది. మినప్ప చూడగానే సున్నివుండలు చేద్దామని అ ంచింది. అవీ చేసిపెట్టుకున్నది.

"ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నా వాళ్ళ మొహం చేసుకోవటానికి తీరిక వుం ద్దూ!"

చిన్నమ్మ మనసులో అనుకున్న కా స్త పెందరాళే వెళితే వాళ్లు ఆఫీసుక వెళ్ళక ముందే చేరుకోవచ్చును. కాకులు కూయక ముందే లేచి బస్సు అందుకోవటానికి వెళ్ళింది చిన్నమ్మ. అయినా బస్సు లేటే అ ంది.

కొడుకూ, కోడలూ ఆఫీసు వెళ్ళి వుంటారు. పోనీలే పనిపిల్ల ఉంట ి కదా! కాసేపు హాల్లోనే గడిపేస్తే వాళ్లు చ్చేస్తారు అనుకున్నది చిన్నమ్మ.

తీరా రిక్షా దిగి లోపలకు వెళితే హాల్లోనే ఉన్నారు రామం.

"అబ్బాయ్! రిక్షావాడి దగ్గర చిల్ల లేదట. చిల్లర వుంటే ఇవ్వరా!"

కొడుకు మాట్లాడకుండా చి తీసి ఇచ్చాడు. రిక్షావాడికి డబ్బులిచ్చి మాను లోపల పెట్టుకున్నది చిన్నమ్మ. మాను లోపల పెడుతూ కొడుకువైపు ాస్తూనే వున్నది చిన్నమ్మ. ఏమైనా మాట్లా ాడేమో ననుకున్నది. ఉలుకూ పలుకూ లేద చిన్నమ్మకు ఆశ్చర్యంగా వున్నది. ఎప్ప ఊరు నుండి వచ్చినా కొడుకు గుమ్మంల ి ఎదురొచ్చేవాడు.

"అమ్మా! సున్నివుండలు తె చ్చావా!" అని అడిగేవాడు. ఏమయిందో? ఇప్పుడు అర్థంతరంగా తల్లి ఊడిపడిందని వాడికి విసుగ్గా వుందా? అయినా వాళ్లిద్ద మధ్యా తానెప్పుడూ జోక్యం కలిగించుకోదు వచ్చి నప్పుడల్లా చూస్తున్నది కొడుకూ, ోడలూ బాగానే వుంటున్నారు. ఏమయిందిప ుడు?

కొడుకు ప్రవర్తనకు చిన్నమ్మ మనసు నొచ్చుకున్నది. లోపలకు వెళ్లింది. డకగది లోకి తొంగిచూసింది. అత్తగారి చూసి కోడలు చివుక్కున లేచివచ్చింది. త ంచుకు నిల్చున్నది. మొహం చూస్తే కళ్లు ి ఏడ్చి ఉబ్బినట్లుగా వున్నాయి.

ఉలిక్కిపడింది చిన్నమ్మ. కొడుకూ, కోడలూ యేమైనా దెబ్బలాడుకున్నారా? ఇది వరకెప్పుడూ వాళ్లు దెబ్బలాడుకోగా తాను చూడలేదు. అసలు వాళ్లకు దెబ్బలాడుకోవటానికి తీరికేది? ప్రొద్దున్నే లేచి కోడలు కాఫీ పెడుతుంటే కొడుకు బాయిలర్ వెలిగిస్తాడు. అక్కడినుండి వాళ్ళిద్దరూ బయల్దేరి బయటకు వెళ్లేదాకా వురుకులూ, పరుగులూనూ. సాయంత్రం అలిసిపోయి ఇంటికి వచ్చి ఏదో ఇంత ఉడకేసుకుంటారు. అలాంటివాళ్లకు ఇపుడేమయింది?

చిన్నమ్మకేమీ తోచలేదు. ఎవరూ మాట్లాడటంలేదు. కోడలు నిశ్శబ్దంగా కాఫీ పెట్టి తీసుకొచ్చి ఇచ్చింది. కాఫీకూడా తాగాలనిపించలేదు చిన్నమ్మకు. రెండు గుక్కలు తాగి కాఫీ అక్కడ పెట్టింది.

"పద్మా! ఒంట్లో బాగాలేదా ఏవిటమ్మా?" కోడలు పద్మ జవాబేమీ ఇవ్వలేదు, వెక్కివెక్కి ఏడుస్తున్నది.

అయ్యో! ఏవయింది? చిన్నమ్మ గుండెలు గుబగుబలాడాయి.

ఆమెకు ఒక్కడే కొడుకు. భర్త పోయాడు. పద్మనే కోడలుగా, కూతురుగా చూసుకుంటున్నది. కొడుకూ, కోడలూ ఇద్దరూ మాట్లాడకుండా కూర్చున్నారు. కొడుకు మొహంమీద కోపం తాండవిస్తున్నది. కోడలు కన్నీళ్లు కారుస్తున్నది. ఆమెకేమీ తోచలేదు.

మళ్లీ కాళ్లీడ్చుకుంటూ కొడుకున్న గది లోకి వెళ్లింది. కాసేపు గుమ్మంలో నిలబడి కొడుకువైపు తేరిపార చూసింది. కొడుకు తలవంచుకుని యేదో ఆలోచిస్తున్నాడు. పలకరించువామంటే చిన్నమ్మకు భయం వేసింది.

పలకరిస్తే విసుక్కుంటాడేమో! తానా ఆడది. కొడుకు అడ్డాలనాటి బిడ్డ కాడు. అన్నీ తెలిసినవాడు. పెద్దవాడయినాడు. వాడికి యేమి చికాకో యేమో!

అయినా కొడుకు అలా మాట్లాడకుండా వుండటం ఆమెకు గుండెల్లో యేదో బరువుగా వున్నట్లనిపించింది. ధైర్యంచేసి గుమ్మంలో నుండి కదిలివచ్చింది.

"అబ్బాయ్ రామం! ఏవిట్రా కోడలు ఏడుస్తున్నది?"

కొడుకు తల ఎత్తి తల్లివైపు చూశాడు. కానీ కోపంగానే వున్నాడు.

"చేసేపని చేసి దొంగ ఏడుపులు ఏడిస్తే ఎవరికి జాలమ్మా!"

"అంత పనికిరాని పని ఏం చేసిందిరా నా కోడలు?"

"అమ్మా! నువ్వు సత్యకాలం మనిషివి. అందరూ నీలాగే వుంటారనుకుంటావు. ఈ రోజుల్లో ఆడవాళ్ళకు స్వరాజ్యం వచ్చింది. వాళ్ల ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. కట్టుకున్నవాడు ఏ యేట్లో కలిసినా ఫరవాలేదు. వాళ్ల స్వార్థం వాళ్లు చూసుకుంటారు."

ఏవిటో చిన్నమ్మకేమీ అర్థంకాలేదు.

ఇంతలో గదిలోనుండి పద్మ విసురుగా అక్కడికి వచ్చింది. ఇంకా కళ్ళవెంట నీళ్లు కారుతూనే వున్నాయి.

"కన్న తండ్రి చావుబ్రతుకులలో వుంటే ఎవరైనా ఏం చేస్తారు? మీకే అలాంటి బాధ వస్తే మీరు మాత్రం ఊరుకుంటారా?"

"ఊరుకోరు నిజమే. కాని మొగుడన్న వాడు వున్నాడు. వాడిని కాస్త సలహా అడుగుదాం అన్న జ్ఞానం ఉండఖర్లా?"

"అంత ప్రమాదంగా వున్న మనిషికి వెంటనే మందులు కావద్దా? మీరు వచ్చేదాకా ఆగితే ఆయన ప్రాణం కాస్తా పోతే?"

"అందుకని నేను ఇన్నాళ్లనుండి ట్రైనింగు కోసం దాచుకున్న డబ్బు తీసుకెళ్ళి ఇస్తావా? అది మీ బాబిచ్చిన సొమ్మనుకున్నావా? నా కష్టార్జితం. ఈ ట్రైనింగ్ అవక

పోతే నా ప్రమోషన్ ఆగిపోతుంది. ఏ భార్యన్నా భర్తకు ఇలాంటి అపకారం చేస్తుందా?''

ఇప్పటికి చిన్నమ్మకు స్పృహ వచ్చినట్లయింది.

''అయితే పద్మా! మీ నాన్నకు బాగా జబ్బుచేసిందా ఏవిటమ్మా?''

''అవునత్తయ్యా! గుండెజబ్బు అకస్మాత్తుగా వచ్చింది.''

''మరి అంత జబ్బుగా వుంటే ఇక్కడే వున్నారేవమ్మా!''

''ఆయన్నే అడుగత్తయ్యా! ఆ డబ్బు తెస్తే తప్ప అక్కడికి పోవద్దన్నారు.''

పద్మ మళ్లీ యేడ్చింది. చిన్నమ్మకు కూడా కళ్ళల్లో నీళ్ల వచ్చాయి.

''రామం! ఏవిట్రా? పద్మ చెప్పేది నిజ ంనా? వాళ్ల నాయనకు జబ్బుగా వుంటే చూడ న్నావా? వద్దురా వద్దు. అంత పని యకు.''

చిన్నమ్మ ఒక్కసారి వణికిపోయింది.

చిన్నమ్మ కొడుకు విస్తుపోయి తల్లివైపు ాశాడు. పద్మ కూడా ఆశ్చర్యంగా చూపింది. న్నమ్మ గొంతు పెకిలించుకుని చెప్పింది.

''నా చిన్నతనంలో నేను కూడా ఇలాంటి ధ అనుభవించానురా. కన్నతల్లినీ, తండ్రినీ ాడవద్దని ఆంక్ష పెడితే ఆడపిల్ల మనసు ంత క్షోభపడుతుందో నీకెలా తెలుస్తుందిరా? బాధ నేను అనుభవించాను. పద్మా! వెంటనే ళ్ళి చూసిరా అమ్మా! ఒరే రామం! రిక్షా పిల్చుకొచ్చి అమ్మాయిని తీసుకెళ్లు.''

''అమ్మా!'' ఏమీ అర్థంకానట్లు రామం తల్లివైపు చూశాడు.

కాని చిన్నమ్మ ఊరుకోలేదు. లేలెమ్మని ఇద్దరినీ లేవదీసింది.

''మీ నాన్నకు ఎలా వుందో చూసిరా. ఇంట్లో ఏదైనా పని వుంటే నేను చూస్తాలే.''

''అత్తయ్యా!'' పద్మకు నోట మాట రాలేదు. గబగబా బయటకు పరిగెత్తింది. వెనకే రామం కూడా వెళ్లాడు.

వాళ్లు వెళ్లాక తలుపులు మూసి మంచం మీద వాలిపోయింది చిన్నమ్మ. తలుచుకుంటుంటే ఆమెకు చిత్రంగా వున్నది. ముప్పై సంవత్సరాల క్రిందట తన భర్తా ఇలాగే






చేశాడు. కాని ఇప్పటికీ, అప్ప ికీ ఎంత తేడా!

ఇవ్వాళ కుర్రవాళ్ల తీరే వేరు ఆడవాళ్ల బాధలు చెపితేనన్నా అర్థం ;చే కుంటారు. కాని అప్పుడో! ఇప్పటికీ గుర్తుగా ;నిపిస్తున్న చేతులమీద వాతలు చూసుకున్నది చిన్నమ్మ. మంచంమీద ముడుచుకు పడుకున్న చిన్నమ్మ. వీపుమీద కట్టిన కందెలు ఇంకా ిప్పి పుడు తున్నట్లే అనిపించింది.

"భగవంతుడా! నాకవన్నీ గు ) చేయకు. నేను భరించలేను."

చిన్నమ్మ మనస్సులోనే ( నుకున్నది. ఎంత మరిచిపోదామన్నా ఒక్కొక్క సారి గుర్తు కొచ్చి గుండెల్లో కలత వేస్తుంది.

అప్పుడే కొత్తగా పెళ్ళయి ఁ త్తవారింటికి వెళ్ళింది చిన్నమ్మ. అత్తనూ, మామనూ చూస్తే పెద్ద పులులను చూసినట్ల భయంగా వుండేది చిన్నమ్మకు. భర్త కూడా ిన్నమ్మతో చనువుగా ఉండేవాడు కాదు.

వెన్నపూస వ్యాపారం చేసే ిడు భర్త. ఒక్కొక్కసారి మంచి లాభా వచ్చేవి. చిన్నమ్మ తండ్రి కూడా వ్యాప ిమే చేసే వాడు. •వేరుశెనక్కాయలు కొని ిమ్మేవాడు. వ్యాపారమే తప్ప పొలంపుట్రా ఏమీలేదు. ఏ కాస్త తేడా వచ్చినా వ్యాపార ిద ఆధార పడ్డ వాళ్ల బ్రతుకు తల్లక్రిందులై ితుంది.

తండ్రికి వ్యాపారంలో నష్ట వచ్చింది. మనిషికి దిగులు పుట్టింది. ద తో జబ్బు పడ్డాడు. తల్లి కేంచేయాలో తోచ ు. తండ్రి కేమి లావాదేవీలున్నాయో ఆమెక తెలియదు. ఆమె చేతిలో పైసా లేదు. ిబ్బునుండి తండ్రి కోలుకుంటే మళ్లీ పరిస్థి లు చక్క బడవచ్చును. కాని ఎలా? వైద్యమే జరిగేటట్లు లేదు.

తనకు తండ్రి వేలకు వేలు కట్నమిచ్చి పెళ్ళి చేశాడు. కాని తండ్రికి జబ్బు వస్తే వైద్యం చేయించటానికి తాను సాయం చెయ్య లేదు. చిన్నమ్మకు పిచ్చిపట్టినట్లయింది. భర్త నడగటానికి చనువులేదు. పోనీ ఎలాగో బ్రతి మాలి తీసుకుందామంటే ఊళ్లోనే లేడు. డబ్బు దాచిన చోటు తనకు తెలుసు. అత్తమామలు లేని సమయం చూసి చిన్నమ్మ ఆ డబ్బులో నుండి వెయ్యిరూపాయలు తీసుకెళ్ళి తల్లి చేతుల్లో పెట్టింది. తండ్రికి వైద్యం జరుగు తున్నది. ఆరిపోయిన తల్లి కళ్ళు మళ్ళీ వెలిగాయి.

కాని చిన్నమ్మకే ముప్పు వచ్చింది. ఊరి నుండి వచ్చి సంగతి తెలుసుకున్న భర్త ఉగ్రుడైపోయాడు. చిన్నమ్మమీద విరుచుకు పడ్డాడు. అత్త నిప్పు ఎగసన దోసింది.

చిన్నమ్మ దొడ్లో పిండి దంచుతున్నది. ఆమె చేతిలో రోకలి లాక్కుని వెంటపడ్డాడు భర్త. చిన్నమ్మ కెవ్వున కేకలుపెట్టి పరి గెత్తింది. ఇంటి చుట్టూ తిప్పించాడు. రోకలి దెబ్బలతో కుప్పలా కూలిపోయింది చిన్నమ్మ.

తండ్రికి జబ్బు నయం కాలేదు. డబ్బు తెస్తే తప్ప తండ్రిని చూడటానికి వీలులేదని ఆంక్ష పెట్టాడు భర్త. చావుబ్రతుకులలో వున్న తండ్రిని కాని, దిక్కుతెన్నూ దొరక్క యేడుస్తున్న తల్లిని కాని యేమని అడుగు తుంది డబ్బు?

కన్నీరుమున్నీరుగా యేడ్చింది చిన్నమ్మ. కడకు చిన్నమ్మ యేదని అడుగుతూనే కన్ను మూశాడు తండ్రి. తండ్రి చనిపోయిన తరు వాత కూడా అత్తింట ఎన్నో కడగండ్లు పడింది చిన్నమ్మ.

కష్టాలతో ముడతలు పడిన ఆ మొహం మీద కన్నీళ్లు జారి దిండులోకి ఇంకిపోయాయి. తలుపు తట్టిన చప్పుడయితే ఉలిక్కిపడి కళ్లు తుడుచుకుని తలుపు తీసింది చిన్నమ్మ. కొడుకూ, కోడలూ నిలబడివున్నారు.

"అత్తయ్యా! నాన్నకు కొంచెం తగ్గింది. మేము వెళ్లేముందే పద్మ యేదని అడిగారట. మమ్మల్ని చూడగానే దగ్గరికి పిలిచి మాట్లా డారు."

పద్మ సంతోషంగా చెప్పింది. కొడుకు రామం తలవంచుకుని నిలబడ్డాడు.

"పోనీలే పద్మా! దేవుడి దయవల్ల మీ నాన్నకు తగ్గింది. ఎందుకురా తలవంచుకు నిలబడతావు? ఇద్దరికీ చిన్నతనం. ఏం తెలి యదు. ఇదిగో పొలం తాలూకు డబ్బు. ఈసారి మందు కొట్టిస్తే కాస్త నువ్వులు బాగా రాలాయి. అమ్మాయికి గాజులు చేయించుదా మని తెచ్చాను. నువ్వేదో ట్రైనింగ్ అంటు న్నావుగా. వుంచుకో. గాజులు వచ్చే సంవ త్సరం చేయించుకోవచ్చు."

కొడుకు చేతిలో బలవంతంగా పెట్టింది చిన్నమ్మ. "అత్తయ్యా" కళ్లల్లో నీళ్ళు నింపుకుని వంగి నమస్కారం చేసింది పద్మ.

"సుపుత్రా ప్రాప్తిరస్తు." దీవించింది చిన్నమ్మ.